


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

04 ఆగస్టు 2025 పేజీలు : 08


## 15 నుంచి అక్క చెల్లెమ్మలకు
# స్త్రీశక్తి పథకం అమలు



- ఆడపడుచులు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోండి
- 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :**

అక్కచెల్లెమ్మలు ఈనెల 15 నుండి స్త్రీశక్తి పథకం అమలవుతుందని, ఈ పథకాన్ని ఆడపడుచులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం కలిగిరి మండలం ఎరుకలరెడ్డిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలం, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వతాతలను, ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సూపర్‌సిక్స్ పథకాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, అన్నదాత సుఖీభవ పథకాల -మిగతా 2లో



- అవయవ దానంపై అపోహలు వీడాలి
- ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలి
- ప్రజలను చైతన్య పరిచేందుకు విస్తృత అవగాహన
- జిల్లా కలెక్టర్ ఆనంద్ వెల్లడి

## అవయవ దానం చేయండి
# ప్రాణదాతలు కండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

అవయవదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరూ అవయవదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జీవన్ ధాన్ సంస్థ, అపోలో, మెడికవర్, కిమ్స్, నారాయణ, ఏసీ ఎస్ ఆర్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని వీఆర్‌సీ సెంటర్ నుంచి కస్తూరిభా కళాక్షేత్రం వరకు వాక్ థాన్ కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఓ నందన్, జీవన్ ధాన్ చీఫ్ ట్రాన్స్ ప్లాంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు, అపోలో హాస్పిటల్



డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ రంజిత్‌రెడ్డి, కిమ్స్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ సతీష్, నారాయణ హాస్పిటల్ ఏజిఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులతో పాటు ప్రముఖ వైద్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. అనంతరం కస్తూరిభా కళా క్షేత్రంలో జరిగిన అవగాహనా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అవయవ దానంపై అపోహలు తొలగించి, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవయవ దానంతో ఎంతో మంది అమూల్యమైన ప్రాణాలు కాపాడవచ్చన్నారు. అవయవ దానం యొక్క విశిష్టతను గుర్తించి ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. చీఫ్ ట్రాన్స్ ప్లాంట్ కో ఆర్డినేటర్, ఏపీ జీవన్ ధాన్ డాక్టర్ రాంబాబు, నగర పాలక సంస్థ కమీషనర్ నందన్, -మిగతా 2లో



- స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన టీడీపీ నాయకులు
- సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన రైతులు

## సోమిరెడ్డి చొరవతో.. కండలేరు ఎడమ కాలువకు
# జలకళ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

కండలేరు జలాశయంలో నీటిమట్టం తగ్గిపోవడంతో ఎడమ కాలువలో గత కొద్ది రోజులుగా నీటి ప్రవాహం ఆగిపోయింది. దీంతో ఎడమ గట్టు కాలువ కింద సాగులో ఉన్న వరిపైర్లు, నిమ్మతోటలతో పాటు పశువులకు తాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పొదలకూరు మండల టీడీపీ నాయకులు ద్వారా రైతులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎడమ కాలువ లిఫ్ట్‌లో విద్యుత్ సరఫరాను అందించే ట్రాన్స్‌ఫార్మర్ పిడుగుపాటుకు గురవడంతో సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమస్యను ఇటీవల డీఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించడంతో కలెక్టర్ ఆనంద్ స్పందించి నిధులు మంజూరు చేశారు. దీంతో సోమిరెడ్డి ఆదేశాలతో -మిగతా 2లో



## గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపుల జోరు
# పట్టించుకునే వారెవరు ?

ఆత్మకూరు ప్రాంతంలోని గ్రామాల్లో పరిశీలిస్తుంటే మద్యం బెల్ట్‌షాపుల జోరు హుషారుగా కన్పిస్తున్నాయి. నాలుగైదు రోజులుగా 'మేజర్‌న్యూస్' గ్రామాల్లో పరిశీలించింది. 02

# ఆత్మకూరును జిల్లా చేయాలి

## మండలాన్ని రూరల్‌గా మార్చాలి - వీర్లగుడిపాడు మండలం మార్చాలి - మంత్రుల ఉపసంఘం పరిశీలించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**
నియోజకవర్గ కేంద్రంగా, డివిజన్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరును జిల్లాకేంద్రంగా మార్చాలని, ఆత్మకూరు మండలాన్ని రూరల్ మండలంగా మార్చాలని, సంగం మండలంలోని వీర్లగుడిపాడు గ్రామాన్ని సమీపంలో ఉన్న ఆత్మకూరు మండలానికి మార్చాలని ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు కోరుతున్నారు. అనాదిగా ఈకోర్కెలు ఉన్నా ఇటీవల జిల్లా, మండల మార్పుల పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించడంతో వారు పరిశీలించేలా వారికి ఒక వినతిపత్రం అందించేలా యోచిస్తున్నారు. ఇప్పటికే ఆత్మకూరు డివిజన్‌కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా, నెల్లూరు–ముంబాయి జాతీయరహదారిపై ఉంది. జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఉంది. ఆర్డీవో, డిఎస్‌పి, వివిద శాఖల డివిజన్ కార్యాలయాలతో ఉంది. సమీపంలో పెన్నానది ఉంది. అవసరమైన స్థలాల అవకాశం ఉంది. శ్రీకాళహస్తి–నడికుడి రైలుమార్గం ఆత్మకూరుమీదుగా రానుంది. రెండు జాతీయరహదారులున్నాయి. అన్నివసతులు, వనరులు ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రంగా మార్చితే రెండు నియోజకవర్గాలకు అత్యంత అనుకూలంగా




ఉంటుంది. మంత్రివర్గ ఉపసంఘ ప్రతినిధులు ఇక్కడి ప్రజల చిరకాలవాంఛగా ఉన్న ఆత్మకూరును జిల్లాగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో జిల్లాలు నూతనంగా ఏర్పాటు చేసినసమయంలో పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం అనగా నేడు ఈ నిబంధనలు సడలించినందున ఆత్మకూరును పరిశీలించాలని కోరుతున్నారు. కాగా ఆత్మకూరు మండలం గతంలో పట్టణంతో సహా 24 పంచాయతీలతో ఉండేది. ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చినందున మిగతా 21 పంచాయతీల మండలాన్ని ఆత్మకూరు రూరల్ మండలంగా నామకరణం చేయాలని, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్ మండలంగా ఉంటే అందరికి సౌలభ్యంగా ఉంటుందని భావిస్తున్నారు. కాగా ఆత్మకూరుకు కేవలం 3 కిలోమీటర్లలో ఉన్న వీర్లగుడిపాడు గ్రామం ప్రస్తుతం దూరంగా ఉన్న సంగం మండలంలో ఉంది. వారు మండలకేంద్రానికి వెళ్ళాలంటే ఆత్మకూరుమీదుగా 32కిలోమీటర్లదూరం ప్రయాణించి వెళ్ళడం అత్యంత అసౌకర్యంగా ఉంటోంది. ఆగ్రామస్థులు వ్యవసాయ, ఇతరత్రా వ్యాపారలావాదేవీలు ఆత్మకూరులోనే కొనసాగిస్తుంటారు. కానీ మండలకేంద్రానికి మాత్రం ఇబ్బందిపడుతూ వెళుతుంటారు. అందువలన వీర్లగుడిపాడు గ్రామాన్ని ఆత్మకూరు మండలంలో చేర్చితే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈమార్పుల గురించి మంత్రివర్గ ఉపసంఘ ప్రతినిధులు పరిశీలించాలని సర్వత్రా కోరుతున్నారు.




# గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపుల జోరు.. పట్టించుకునే వారెవరు ?



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**
ఆత్మకూరు ప్రాంతంలోని గ్రామాల్లో పరిశీలిస్తుంటే మద్యం బెల్ట్‌షాపుల జోరు హుషారుగా కన్పిస్తున్నాయి. నాలుగైదు రోజులుగా **'మేజర్‌న్యూస్'** గ్రామాల్లో పరిశీలిస్తుంటే.. జనాల నుండి తమ గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, తమ గ్రామంలో ఐదు మందని ఒక గ్రామం వారంటే.. తమ గ్రామంలో నలుగురు, తమ గ్రామంలో ఇద్దరు అమ్ముతున్నారని చెబుతున్నారు. మండలంలోని చెర్లోయడవల్లి గ్రామంలో మాత్రం తద్భిన్నంగా చెప్పారు. ఆ గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే 10 వేల రూపాయల జరిమానా విధించేలా ఆంక్షలు విధించుకొని కట్టుబాటు చేశారు. మండలంలో ఈ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. గ్రామాలకు మద్యంను దుకాణాదారులే సరఫరా చేస్తుంటారని చెబుతున్నారు. మహిమలూరులో మద్యం దుకాణం ఉన్నందున సమీప రామస్వామిపల్లిలో మాత్రం బెల్ట్‌షాపులు లేవని చెబుతున్నారు. మద్యం దుకాణాలను ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని మహిమలూరులో ఏర్పాటు చేయగా అక్కడికెళ్ళి మద్యపాన ప్రియులు మద్యం తెచ్చుకోవడం కొంత తగ్గుతుందని అందరూ భావించగా గ్రామాలకే మద్యం సరఫరా అవుతుండడంతో మద్యం సేవించేవారి సంఖ్య కూడా పెచ్చుపెరిగిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొన్ని చోట్ల దేవుడిపాట అంటూ మద్యం విక్రయించేవారు కొంత నగదును చెల్లించి మద్యం విక్రయించేలా ఏర్పాట్లు జరగ్గా మరికొన్ని చోట్ల పంచాయతీ వారికి నగదు చెల్లించే ఏర్పాటు జరిగిందని చెబుతున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు లేనేలేవని ప్రభుత్వం చెబుతుండగా గ్రామాల్లో ప్రజలు మాత్రం విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి కట్టడి చర్యలు లేకుండా మౌనంగా చూస్తు న్నారని, ఎవరైనా స్క్వాడ్ సిబ్బంది దాడులు నిర్వహించినపుడు మాత్రమే సంబంధిత వ్యక్తులను తీసుకెళుతుంటారని, వారు బెయిల్‌పై వచ్చి మళ్ళీ మద్యం విక్రయాలు సాగిస్తుంటారని కొందరు చెబుతు న్నారు. ఏదేమైనా ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో మాత్రం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలనుండి తెలుస్తోంది.

ఈ పరిస్థితి మహిళలకు కూడా ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరి అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## సోమిరెడ్డి చొరవతో.. కండలేరు ఎడమ కాలువకు జలకళ



*(మొదటి పేజీ తరువాయి)*
అధికారులు యుద్ధప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు మోటార్లకు సర్వీస్ చేయడంతో ఆదివారం మండల టీడీపీ నాయకులతో కలిసి అధికారులు ఎడమ కాలువకు లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. దీంతో ఎడమ కాలువకు నీరు విడుదల చేయించి పంటలు కాపాడిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఈ ప్రాంత రైతులు ధన్యవాదాలు తెలిపారు. నీరు విడుదల చేసిన వారిలో ఇరిగేషన్ అధికారులతోపాటు టీడీపీ పొదలకూరు మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, పులిపాటి వెంకటేశ్వర్లు, ఎత్తపు వెంకటరెడ్డి, వెన్నపూస శ్రీనివాస్ రెడ్డి, మలిరెడ్డి ఓబుల రెడ్డి, రమణా రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## 15 నుంచి అక్క చెల్లెమ్మలకు
## స్త్రీశక్తి పథకం అమలు

*(మొదటి పేజీ తరువాయి)*
గురించి ఆరా తీశారు. అన్ని పథకాలు అందుతున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని మహిళలు, అవ్వతాతలు, అన్నదమ్ములు ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు లేని నిరుపేదలు, స్థానిక సచివాలయంలో అర్జీలు అందజేసి అప్లై చేసుకోవాలన్నారు. హౌసింగ్ ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. స్థలం లేని వారికి కూడా రెవెన్యూ అధికారులు స్థలాన్ని మంజూరు చేస్తారని తెలిపారు. పి4 విధానంలో, నాలుగు బంగారు కుటుంబాలను దత్తకు తీసుకుంటానని, ఆ గ్రామానికి చెందిన షేక్ ఖాజా మస్తాన్ తెలియజేయగా.. ఆయనను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి దాతలు ఇంకా ముందుకు రావాలని బంగారు కుటుంబాలను దత్తకు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేదరికం నుండి బయట పడాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, చేవూరు జనార్ధన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## అవయవ దానం చేయండి.. ప్రాణదాతలు కండి

*(మొదటి పేజీ తరువాయి)*
అపోలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ రంజిత్ రెడ్డి, కిమ్స్ సీఈఓ డాక్టర్ సతీష్ తదితరులు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అంగధాన్ జన జాగృతి అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవయవదానంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక జీవన్మృతుని అవయవ దానంతో 8 మంది ప్రాణాలు కాపాడవచ్చన్నారు. అవగాహనా లోపం, మూఢ నమ్మకాలు కారణంగా ఎక్కువ మంది అవయవ దానానికి ముందుకు రావడం లేదన్నారు. అందుకే ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం కోసం, అవయవ దానంతో ఎంతో మంది అమూల్యమైన ప్రాణాలు కాపాడేందుకు అన్ని వర్గాలను చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శనివారం నగరంలోని అపోలో హాస్పిటల్‌లో సాయంత్రం ఏసీఎస్ఆర్ కళాశాల హాస్పిటల్‌లో వైద్యులు, నర్సులు, కో ఆర్డినేటర్లకు బ్రెయిన్ డెడ్ అంటే ఏమిటి.. అవయవ దానాన్ని చట్టబద్ధంగా ఏవిధంగా చేయాలి.. అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అవయవ దానం యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని కోరారు. కార్యక్రమంలో జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.మాధవి, అపోలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, అపోలో, మెడికవర్, నారాయణ, కిమ్స్, జీజీహెచ్ హాస్పిటల్ వైద్యులు, నర్సులు, పలువురు ప్రముఖులు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ప్రాచీన కళారూపం పిచ్చిగుంట్ల వారి కథ..**

# నానాటికి కనుమరుగవుతున్న కళారూపాలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కళారూపాలలో చాలా ప్రాచీనమైనది పిచ్చి కుంట్ల వారి కథ ఆంధ్రప్రదేశ్లో చిరకాలం నుండి ప్రచారంలో ఉన్న కళా రూపమే ఈ పిచ్చికుంట్ల వారి కథ. ఈనాటికీ వారు వెనుకబడ్డ ప్రాంతా లలో కనిపిస్తూ ఉంటారు మన వంశ గోత్రాల నామాలను వర్ణిస్తూ గోత్రాలను చెబుతూ ఉంటారు వీరు కథలు చెప్పుకుంటూ వచ్చిన సంభా వనలతో జీవితాన్ని గడుపుతూ ఉంటారు. మీరు చెప్పే కథల్లో ప్రాముఖ్య మైనది.. చారిత్రాత్మకమైనది వీరోచితమైనది శ్రీనాథ మహాకవి రచించిన పల్నాటి వీర చరిత్ర. ఈ కథను ప్రారంభిస్తే దాదాపు 15 రాత్రులు చెబు తారు పిచ్చిగుంట్ల వారి కథలలో శృంగారం వీరం కరుణ రసాలకు ఎక్కువ అవకాశం ఉంటుంది తెలుగు జానపద సంగీతానికి వేల సంవత్సరాలుగా ప్రాణబీక్ష పెట్టిన భిక్షక గాయకులు పిచ్చిగుండ్లు శారద కండ్రు వీరముష్టులు జంగాలు దాసర్లు, బుడబుక్కల బవనిరు బొమ్మలాటగాళ్లు పిచ్చి కుంట్ల వారు వంశ కుల గోత్రాలను రామాయణ భారతాధి కథలను అన్ని కుటుంబాల వారికి చెబుతూ ధాన్యం సంభవంలో తీసుకునేవారు అంగవైకల్యం గల కుంటి వారని యాచకులని అర్థమవుతుంది వారు ప్రథమంలో కాపు గోత్రాలను చెబుతుండేవారు కాలక్రమేనా కమ్మ గోత్రాలతో పాటు ఇతర కులాల గోత్రాలను కూడా చెబుతుండేవారు అలాంటి వారు గోత్రాలను చెబుతూ యాసించేవారు. పిచ్చిగుంట్ల వారందరూ మూర్తిభవించిన వీరశైవ మతాన్ని ఆరాధించేవారు వీరు విస్తృతంగా ప్రచారం చేశారు వీరు శక్తి ఉపాసనపరులు రేణుక మహత్యాన్ని పోచమ్మ ఎల్లమ్మ మరిడమ్మ కథలను ప్రచారం చేయడమే కాకుండా నమ్మిన దేవతల కొలువులు కొలుస్తారు వీరికి మూలదైవం శ్రీశైల మల్లికార్జునుడు.

### వారికి ఆ పేరు ఎలా వచ్చింది

అక్కడక్కడ ఈనాడు మాకు కనిపించే పిచ్చుకుంట్ల వారి గురించి కథలుగా చెబుతుంటారు త్రిమూర్తుల వివాహ సందర్భంలో వారి వారి గోత్రాలను వల్లించడానికి మూడు మట్టి బొమ్మను చేసి వాటికి ప్రాణం పోశా రని అలా బొమ్మల నిర్మాణంలో ఒక బొమ్మ కాలు కుంటిగా ఉండడం వల్ల అతని సంతానమంతా బిక్షమెత్తే కుంటివాడు అయ్యారని చెబుతారు. మరో కథ ఏడుగురు యాదవ కాంతులు సంతానం కోసం భక్తిశ్రద్ధలతో శివుని గూర్చి తపస్సు చేశారని వారి భక్తికి మెచ్చిన శివుడు ఒక కుంటి బాలుని పెంచమని వరం ఇచ్చాడని ఆ తరువాత వారంతా గర్భదారులై ఏడుగురు ఆడపిల్లల్ని కన్నారని ఆ ఏడుగురు పిల్లల్ని పెద్దవాళ్ళను చేసి ఒక కుంటి వాడికి ఇచ్చి శివుడు పెళ్లి చేయమన్నాడని ఆ ప్రకారం వాళ్ళు చేశారని చెబు తారు. ఆ తర్వాత శివుడు అతనికి ఒక శంఖాన్ని గంటను శూలాన్ని ఒక ఎద్దును ఇచ్చి భిక్షాటన చేసి జీవించమన్నాడని అతని సంతానమే పిచ్చి కుంట్లని చెబుతూ ఉంటారు ఆనాటి పరిస్థితులు సమస్యలను ప్రజలకు తెలియజేయడానికి ప్రాచీన కళారూపమైన పిచ్చిగుంట్ల కళారూపాన్ని ప్రజా నాట్యమండలి ఉపయోగించింది. పిచ్చికుంట్ల వారు ఈనాటికి గుంటూరు జిల్లా రెంటచింతల గ్రామంలో చెరుకుపాలెం మునిపల్లె గామారి పాలెం టంగుటూరు మొదలగు ప్రాంతాలలో.. తెలంగాణ ప్రాంతాలైన వరంగల్‌లో అంగల చర్ల ప్రాంతాలలో కొన్ని కుటుంబాల వారు నివసిస్తున్నారు.

### నానాటికి వీరి కథలకు ప్రాధాన్యత తగ్గుతుంది

ఒకప్పుడు పిచ్చిగుంట్ల వారి కథ అంటే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఎంతో ఆసక్తిగా వినేవారు కానీ క్రమక్రమంగా వారి కథలకు ప్రాధాన్యత తగ్గుతూ వస్తుంది ప్రస్తుతం ఎక్కడో కొన్ని ప్రాంతాలలో తప్ప మిగిలిన ప్రాంతాలలో కనుమరుగైపోతుంది. ప్రస్తుతం వస్తున్న సాంకేతిక విజ్ఞానం టీవీలు సెల్ ఫోన్లు తదితరాలకు రావడంతో పిచ్చుకుండ్లను ఆద రించేవారు తగ్గిపోతున్నారు. ఇప్పటికి కూడా గ్రామీణ ప్రాంతాలలో రాత్రి సమయాలలో ఆ యొక్క కథలను చెప్తూ ఉన్నారు. వీరికి ఒక జట్టుగా ఏర్పడి ఆ కథను చెప్పడం ప్రేక్షకులను అలరించడం జరుగుతుంది. వీరిలో ఒకరు కథకుడు ఇద్దరు వంతలు ఉంటారు కథకుడు చెప్పే కథకు ఈ వంతలు వంత పలుకుతూ హాస్యాన్ని పండిస్తూ ఉంటారు. హాస్యంతోపాటు కథను వివరంగా శ్రోతలకు అర్థం అయ్యేలా చెప్తూ ఉంటారు కథ ఆసక్తికరంగా ఉండడంతో శ్రోతల మనసు పక్కకు పోనీయకుండా ఈ వంతలు పిట్టి కథ ను చెబుతూ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తూ ఉంటారు. కొన్ని గ్రామాలను తమకు మీరాసిగా తీసుకొని వారి వద్ద నుంచి సంభవనులు పుచ్చుకొని వెళు తూ ఉంటారు. గతంలో ప్రతి సంవత్సరం వచ్చే వీరు రాను రాను రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి వస్తు గోత్రనామాలు చదువుతూ సంభా వనలో అడిగి తీసుకెళ్తూ ఉంటున్నారు. ఒక్కొక్కరు ఒక్కోరకంగా తమకు ఉన్న దానిలో వాళ్ళు సంతృప్తి పరుస్తూ బియ్యము బేడలు వంటసామగ్రి నగదు ఇచ్చి పంపుతూ ఉంటారు. ఆ కుటుంబ యజమాని ఇచ్చిన సంభావనతో తృప్తిపడి వారిని ఆశీర్వదించి వెళుతూ ఉంటారు ఈ విధంగా పిచ్చి కుంట్ల వారి జీవితం గడుపుకుంటూ ఉన్నారు. కావున ప్రాచీన కళా రూపాలను ప్రజలు ఆదరించి కాపాడుకుంటే వాటి వల్ల ప్రయోజనాన్ని పొందే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గడప గడపకూ దూదేకుల కార్యక్రమం : జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలలో ఉన్న దూదేకుల కులస్తుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించ డానికి ఆదివారం నెల్లూరు జిల్లాకు సరిహద్దు ప్రాంతమైన వరికుంటపాడు గ్రామం నుండి దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, దూదేకుల గడప గడప ప్రోగ్రామ్‌ను స్థానిక దూదేకుల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో దాదాపు 20లక్షల మంది దూదేకుల కులస్తులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ లెక్కల ప్రకారం 452000 మంది మాత్రమే దూదేకుల కులస్తులు ఉన్నారని 2011 జనాభా లెక్కలు చెపుతున్నారు. ఇందు వలన మనం మన యొక్క హక్కులను కాపాడుకోవడానికి, రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2026 మార్చి నుండి జన గణనతోపాటు కుల గణన ప్రక్రియ చేపడుతు న్నారు. ఈ సందర్భముగా జనాభా లెక్కల కోసం అధికారులు మన ఇంటి వద్దకు వచ్చినప్పుడు మనం మన కులాన్ని ఇండియన్ - ఇస్లాం - దూదేకులగా నమోదు చేసుకోవాలి. లేని పక్షంలో మనల్ని బీసీ ఈగా నమోదు చేసే అవకాశం ఉంది. ఇందుకోసం నెల్లూరు జిల్లాలో ఉన్న దూదేకుల కులస్తులను గుర్తించి వారిని చైతన్య పరచడానికి గడప గడపకూ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. అంతే కాకుండా జిల్లాలో ఉన్న దూదేకుల ఇంటి వద్దకు వెళ్లి వారికి ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కలిసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయ డం జరుగుతుంది. స్థానిక సంస్థలలో దూదేకుల కులస్తులు అధికంగా ఉన్న ప్రాంతాలలో మాకు సర్పంచ్‌లుగా, వార్డ్ మెంబర్‌లుగా, కో ఆప్షన్ సభ్యులుగా, మున్సిపాలిటీలలో కార్పొరేటర్‌లుగా అవకాశం ఇవ్వాలని, ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న నాయకులను, ఎమ్మెల్యేలను కలసి దూదేకులకు అవకాశం ఇవ్వాలని కోరడం జరుగుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ప్రకటించి ఉన్నారు. దూదేకుల కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేసి, చైర్మన్ / డైరెక్టర్‌లను నియమించాలని, నామినేటెడ్ పదవులలో దూదేకులకు జనాభా ప్రాతిపదికన పదవులు ఇవ్వాలని కోరుచున్నాము. వరికుంటపాడు మండల కమిటీ అధ్యక్షులుగా షేక్ పీరయ్యని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, వరికుంటపాడు మండల అధ్యక్షులు షేక్ పీరయ్య, రాష్ట్ర కార్యదర్శి సిద్దయ్య, యూత్ నాయకులు షేక్ మస్తాన్ (అగ్ని), షరీఫ్, మహమ్మద్, ఉదయగిరి మండల అధ్యక్షులు షేక్ అల్లా భాషా,నాగుల్ మీరా వలి, షేక్ అమీన్, ఖాసింబీ, సైదా భాను, స్థానిక దూదేకుల సోదరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన కమిటీ ఏర్పాటు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. సమావేశానికి పార్టీ అధ్యక్షులు వేల్లపాలెం సంపత్‌రెడ్డి అధ్యక్షత వహించగా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా 53 మందితో నూతన కమిటీని పార్టీ నియమించింది. అనంతరం ఈ కార్యక్రమాన్నిదేశించి నాయకులు మాట్లాడారు. జిల్లా పర్యటనకు వస్తున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జెన్కో కార్మికుల సమస్యలపై పోరాటం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని ఏపీ జెన్కో కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం ప్రాజెక్టు మెయిన్ గేట్ వద్ద నుండి నిర్వాసిత కాలనీ వరకు కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ నాయకులు మాట్లాడారు. 7వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే ర్యాలీ చేసామ న్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాన్స్‌ను ఆశీర్వదించిన కావలి ఎమ్మెల్యే




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పకు చెందిన చల్లా శ్రీకాంత్ - ప్రియాంక దంపతుల కుమారుడు హిమాన్ష్ మొదటి జన్మదిన వేడుకలు శనివారం రాత్రి వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా ప్రభుత్వం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం పంటల సాగులో అన్నదాతలకు అండగా ఆదుక ంటుందని నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పథకం సొమ్మును ప్రభుత్వం రైతు ఖాతాలకు జమ చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేసు న్నారన్నారు. వైసీపీ తన ఐదేళ్ల పాలనలో రైతులను నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలకతీతంగా ప్రతిఒక్కరికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం లో యాంత్రీకరణ తీసుకొచ్చి రైతులను అన్నివిధాలు ఆదుకుంటూ లాభసాటిగా మారుస్తుందన్నారు.

# వీఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన వీబీఆర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** వీఆర్ గ్రాండ్ నూతన ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆదివారం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. నగరంలోని స్థానిక హరినాథపురం నారాయణ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన నూతన ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేమిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో భోజన ప్రియుల కోసం నూతన రెస్టారెంట్‌ని ఏర్పాటు చేయడం అభి నందనీయమన్నారు. వీఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను కుటుంబ సమేతంగా విచ్చేసి ఆదరించాలని వేమిరెడ్డి కోరారు. ఇటువంటి మరిన్ని రెస్టారెంట్లు నెల్లూరు నలుమూలల ప్రారంభించాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. రెస్టారెంట్ అధినేత బుట్టి వంశీధర్ రెడ్డి మాట్లా డుతూ.. మా శ్రేయోభిలాషి, అత్యంత ఆప్తులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా సువిశాలమైన ప్రాంగణంలో రెస్టారెంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రుచికరమైన అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ ఐటమ్స్‌ను బోధన పిల్లలకు అందిస్తున్నామని, నెల్లూరు ప్రజలు తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపోవ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు.

# కండలేరు వరద కాలువకు నీటి విడుదల



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్టు నుంచి కండలేరు వరద కాలువకు మూడువేల క్యూసెక్కుల సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి, సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ బి.వెంకట రమణారెడ్డి, సోమశిలప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాస్ కుమార్ చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. తొలిత గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. కండలేరు వరద కాలువకు మూడు వేల క్యూసెక్కులు నీటిని విడుదల చేశామని 6వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలవాయి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్, తెలుగు గంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, సోమశిల ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర ప్రసాద్, ఉత్తర కాలువ నీటి సంఘం అధ్యక్షులు డి.పెంచల ప్రసాద్ నాయుడు, తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, సాంబయ్య నాయుడు, ఉదయగిరి శ్రీకాంత్, జేఈలు పాపిశెట్టి నిఖిల్, పెద్దిరాజు, ఆంధ్రప్రదేశ్ వర్క్ చార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పలపాటి రామయ్య, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాజెక్టు సిబ్బంది గుడిపాటి రవి, గుమ్మడి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# బీటీఏ 25వ వార్షికోత్సవ వేడుకలు : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** సమాజంలో అత్యున్నత గౌరవం గురువుల సొంతమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పెన్షనర్స్ భవనం నందు బిటిఏ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి హాజరైనారు. బిటిఏ సంఘం, ఉపాధ్యా యుల గొప్పతనాన్ని చక్కగా వివరించారు. ఉపాధ్యాయులైన వారు జీవితానికి అంకురం వంటి వారని, విద్యార్థుల జీవితాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దగలవారని కొనియా డారు. గత ప్రభుత్వంలో టీచర్లు జీతాల కోసం ఎదురు చూసేవారని, నేడు 1వ తేదీనే జీతాలు అందుకుంటున్నారని తెలిపారు. టీచర్లకు, విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యా శాఖ మంత్రి లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ.. బీటీఏ సంఘం రాష్ట్రంలో బలమైన సంఘంగా, అంతేకాకుండా ఆంధ్ర ప్రదేశ్ లోనూ, తెలంగాణలో కూడా బీటీఏ సంఘం ఒక మహాశక్తిగా ఎదుగుతుందని తెలి పారు. ఒక మహిళను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఘనత ఒక బహుజన టీచర్ అసోసియేషన్‌కు మాత్రమే దక్కుతుంది అని అన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో సంఘం బలోపేతానికి రాష్ట్ర శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని అదేవిధంగా బీటీఏ సంఘం ఆవిర్భ వించిన నెల్లూరు జిల్లా సంఘానికి తలమాని కంగా పనిచేస్తుందని వారు కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు మణి సుబ్బు మాట్లాడుతూ.. నేటికీ జిల్లాలోని 36 మండలాల్లో క్యాంపెయిన్ నిర్వ హించి సభ్యత్వ నమోదు నిర్వహిస్తుందని తెలి పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాసప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో అభివృద్ధికి రాష్ట్ర శాఖ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. రాష్ట్ర నాయకు లు విధిగా సంఘ సభ్యత్వ కార్యక్రమాల్లో, మండల కార్యాలయంలో విధిగా పాల్గొని జిల్లాని ముందు వరుసగా ఉంచాలని, అన్ని మండలాల్లో కాంపెయిన్ నిర్వహించి సత్తా చాటే విధంగా రాష్ట్ర నాయకత్వం మార్గదర్శనం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అనేకమంది రిటైర్డ్ ఉపాధ్యాయులను, రాష్ట్ర నాయకులను ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి పి.ఆదినారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలయ్య, రాష్ట్ర ఉపాధ్య క్షులు వరుసగా మనోజ్ కుమార్, పి.లక్ష్మయ్య, కట్టా రమేష్, ఎం.భాస్కర్, వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు జిల్లా నాయకులు, జిల్లాలోని అన్ని డివిజన్లోని మండలాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకులంలో సీట్ల భర్తీకి అవకాశం




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆదురుపల్లిలో ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకులంలో ఐదవ తరగతికి సంబంధించిన పది ఎస్సీ సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ తెలియ జేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సోమవారం ఉదయం గురుకులంలో స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని ఆమె సూచించారు. విద్యా అవకాశాన్ని వినియోగించుకోవాలని, అర్హత కలిగిన విద్యార్థులు తప్పకుండా ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాల కోసం గురుకులంలో ప్రత్యక్షంగా సంప్రదించవచ్చునని తెలియజేశారు.

# సుంకర అంజమ్మ నేత్రదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం రాజీవ్ నగర్‌లో నివాసముంటున్న పట్టణ వైసీపీ నాయకులు సుంకర దయాకర్ రెడ్డి తల్లి సుంకర అంజమ్మ (82) వృద్ధాప్యంతో మరణించగా, ఆమె చివరి కోరిక మేరకు ఆమె నేత్రాలను కావలి రెడ్‌క్రాస్ సహకారంతో దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ ఆమె కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ తల్లి నేత్ర, అవయవ దానాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండేదని, 20 సంవత్సరాల క్రితమే కావలి రెడ్ క్రాస్‌కు నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాన్ని అందజేసిందని పేర్కొన్నారు. కాగా అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం రోజున నేత్రదానం చేసే అవకాశం ఆమెకు లభించిందని, ఆమె మరణానంతరం మరో ఇద్దరు కార్నియా అంధులకు చూపు కల్పించడం తమకు సంతోషం కలిగిస్తుందని వివరించారు. జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్ దయాకర్ రెడ్డికి ప్రశంసాపత్రాన్ని బహుకరించారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 142వ నేత్రదానమని వారు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం ఇంచార్జి ఇలింద్ర శ్రీవాణి దయాకర్ రెడ్డి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు నేత్రదాత సుంకర అంజమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు.

# ఉచిత విద్యుత్‌పై నిరాశతో నేతన్నలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల సౌత్ మోపూర్ గ్రామం లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పముజుల హరి వివేక రుల సమావేశంలో మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో 80వేల కుటుంబా లకు నేతన్న నేస్తం పథకం అమలు చేయ బడింది. అలాగే 100యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అదే విధంగా గతంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం మూడు లక్షల ఇరవై వేలు కుటుంబాలు ఉన్నాయని ప్రగల్బాలు పలికారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత 50వేల కుటుంబాలకి 200 యూనిట్లు ఉచిత కరెంటు పథకం అమలు చేయడం చాలా ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. అలాగే అద్దె ఇంట్లో మగ్గం నేసే నేతలకు ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 11 రకాల రిజర్వేషన్ చట్టాలను అమలు చేయా లని తెలిపారు. అదేవిధంగా చేనేతపై విధించిన జిఎస్టి నీ వెంటనే రద్దు చేయాలి, పాలకమండలి ఎలక్షన్స్ వెంటనే జరపాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయులు షేక్ ఖాజా మస్తాన్, నూర్జాన్ దంపతులు

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల

**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం ఎరుకుల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన షేక్ ఖాజా మస్తాన్, నూర్జాహాన్ దంపతులు అందరికీ ఆదర్శనీయులని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన షేక్ ఖాజా మస్తాన్ నూర్జాన్ దంపతుల ఆధ్వర్యంలో నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా జరుగుతున్న దాన్యాధివాసం, క్షీరాదివాసం, అభిషేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలన్న సంకల్పంతో కులమతాలకు అతీతంగా అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని గ్రామంలో నిర్మించి, ఈరోజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా అభయాంజనేయ స్వామి నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన తోకల పెద్ద సుబ్బయ్య చిన్నమ్మ లను అభినందించారు. గ్రామస్తులంతా ఐకమత్యంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందుకోవడం శుభ పరిణామం అన్నారు. భక్తిశ్రద్ధలతో ఇటువంటి కార్యక్రమాలను శోభాయ మానంగా చేసుకోవడం భక్తికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ఇదే సంకల్పంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ



నాయుడు, చేవూరు జనార్దన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, గ్రామ పెద్దలు ఇతర నాయకులు మహిళా భక్తులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా




- పూటకో యూనిట్ రేటు నిర్ణయించేందుకే స్మార్ట్ మీటర్లను తీసుకువచ్చారు
- అదాని లాంటి కార్పొరేట్ కంపెనీలకు విద్యుత్ సంస్థను అప్పగించడానికి ఒప్పుకోము

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజలపై భారాలు మోపే విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు తక్షణమే ఆపాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నెల్లూరు సిటీ కోటమిట్ట చేపల మార్కెట్ సెంటర్ నుండి షాది మంజిల్ మీదుగా విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి సి.ఎస్. సాగర్, సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సిరాజ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు యానాదయ్య, ఎస్‌యుసిఐ పార్టీ నాయకులు బసవరాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ పంపిణీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉందని దానిని అదాని లాంటి కార్పొరేట్ కంపెనీల వశం చేసేందుకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు రంగంలోకి తీసుకువచ్చారని అన్నారు. విద్యుత్ పంపిణీ పేరుతో కార్పొరేట్ కంపెనీలు మరింత దోపిడీ చేస్తాయని అన్నారు. పగలుపూట ఒక యూనిట్ రేటు రాత్రిపూట ఒక యూనిట్ రేటు రోజుకో యూనిట్ రేటు స్మార్ట్ మీటర్ల ద్వారా నిర్ణయిస్తారని తెలిపారు. ఫోన్ రీఛార్జ్ మాదిరిగా రీఛార్జి చేయించుకునే పరిస్థితి కల్పిస్తారని అన్నారు. ప్రజల నెత్తిన గుది బండగ మారే స్మార్ట్ మీటర్లు తక్షణమే బిగించే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల పేర్లతో అదనపు భారాలు కరెంట్ బిల్లుల్లో మోపుతున్నారని వాటిని రద్దుచేసి కరెంటు చార్జీలు తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఐక్యంగా స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు షేక్ ఫయాజ్, హ్యామయున్, ఇస్మాయిల్, అజీజ్, షాన్ వాజ్, అశోక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### వినాయక చవితి ఉత్సవాల కోసం..

# పెన్నా నిమజ్జోత్సవ ఘాట్ పరిశీలన

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలోని వినాయక చవితి ఉత్సవ నిర్వహణ బృందం శనివారం రంగనాయకులపేట తిక్కన పార్క్ వద్ద పెన్నా ఘాట్ అభివృద్ధి పనులపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. రంగనాయకులపేట పెన్నా ఘాట్ వద్ద జంగిల్ క్లియరెన్స్, నీటి నిల్వ సామర్థ్యం పెంపు కోసం బండ్ నిర్మాణం, పెద్దక్రేన్లు నిర్వహణ, పూర్తిస్థాయి ఐమాక్స్లైట్ ఏర్పాటు చేసే ప్రణాళికను, పెన్నా ఘాటు వద్ద నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఘాట్ అభివృద్ధిపనులు పూర్తయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పి.సత్య నాగేశ్వరరావు, గౌరవ సలహాదారు పి.సురేంద్ర రెడ్డి, అధ్యక్షులు



శ్రీకాంత్, వేలూరు మహేష్, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మండ్ల ఈశ్వరయ్య, హర్షవర్ధన్, సుధీర్, కప్పిర శ్రీనివాసులు, భాస్కర్ గౌడ్, చంద్రశేఖర్, నారా శ్రీనివాసులు, చిత్తలూరు సుందర్రామిరెడ్డి, ఏవిఆర్ మోహన్ రావు, మదన్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

# విద్యార్థి దశలో నాయకత్వం లక్షణాలు ఉండాలి

- పోర్టు సీఈఓ జగదీష్ పటేల్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచి నాయకత్వం లక్షణాలు ఉండాలని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ అన్నారు. ఆదివారం అదాని వరల్డ్ స్కూల్‌లో విద్యార్థి విభాగాల నాయకుల పదవి ప్రమాణ స్వీకారం జరిగింది. అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ విచ్చేసి ప్రసంగించారు. తన సతీమణి చాందిని పటేల్‌తో కలిసి విద్యార్థి నాయకులకు బ్యాడ్జిలను ప్రదానం చేశారు. అనంతరం అదానీ ఫౌండేషన్ అకడమిక్ మేనేజర్ విరాజ్ వోరా మాట్లాడారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. విద్యార్థి నాయకులు తమ నేతృత్వంలోని పాఠశాల, విద్యార్థులను మరింత ముందుకు తీసుకు వెళ్ళాలని సూచన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైనందుకు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓకు అకడమిక్ మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆటోవాలాలు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీఐ ఎన్.వెంకటరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఆటోడ్రైవర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్రభంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ఆటోలను నిలిచి ట్రాఫిక్కు అంతరాయం కలిగిం చవద్దన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను చేరవేసే ప్రమాదాలకు గురికావద్దన్నారు. ప్రతిఒక్కరు లైసెన్సు కలిగి ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అలాగే పంచాయతీ బస్టాండ్ వ్యాపారస్తులతో చర్చించారు. మార్జిన్లను ఆక్రమించి వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకొంటామన్నారు. బస్టాండ్ వైశాల్యం తక్కువుగా ఉన్నందున అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే శిశువు ఆరోగ్యం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** తల్లిపాల మీద పాత అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని ఆదివారం తల్లిపాల వారోత్సవాలు జరిగింది. ఈ సందర్భంగా సోమశిల అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ పురిటి పిల్లలకు, శిశువులకు తల్లి పాలు ఇవ్వాలని, తల్లి పాల వలన శిశువులో వ్యాధి నిర్ధారణ శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు.శిశువ పెరుగుదలకు తల్లి పాలు ఇవ్వడం చాలా అవసరం అన్నారు.ఈ అంగన్వాడి టీచర్లు పద్మ, బుజ్జమ్మ, విజయలక్ష్మి, రాములమ్మ, తులసి, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నేతల ఇంట విషాదం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత, జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షుడు యోగానందరెడ్డి మాతృమూర్తి ధనమ్మ (78) అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృత దేహానికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుష్పాంజలులు సమర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే తిమ్మరాజుపల్లి అరుంధతివాడకు చెందిన మాజీ సచివాలయ కన్వీనర్ చంద్రబాబు సోదరుడు శివరామయ్య(43)మృతికి, నియోజక వర్గ ఇన్చార్జ్ మోహిత్ రెడ్డి, ప్రగాఢసానుభూతి తెలిపారు. వీరితోపాటు రామచంద్రపురం, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చంద్రన్న సుపరిపాలనలో ఇంటింటా సంతోషం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిఎన్ కండ్రిగ మండలం పుత్తేరి, పివి కండ్రిగ, అలతూర్, విఎస్ పురం గ్రామపంచాయతీల పరిధిలో సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ శంకర్ రెడ్డి ఇంటింటికి వెళ్లారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు వృద్ధులు మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్కువ సమయంలోనే సుపరిపాలన ద్వారా సత్యవేడు నియోజకవర్గ ప్రజలతోమమేకమై, ముందుకు సాగుతూ కూరపాటి శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలను ముఖ్యంగా టిడిపి మహిళా నాయకురాలను సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో అందరిని కలుపుకొని పోతూ ప్రచారాన్ని మండలాలలో జోరుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.




## గుండెపోటుతో నాదముని మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం గొడుగుచింత గ్రామానికి చెందిన దుబాయ్ నాదముని ఆదివారం ఉద యం గుండెపోటుతో మృతి చెందాడు. నాదముని పెనుమూరులో చికెన్ సెంటర్ పెట్టుకుని కుటుంబాన్ని పోషించేవాడు. ఆదివారం ఉదయం చికెన్ సెంటర్ వద్ద గుండెపోటు రావడంతో పెనుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ స్వగ్రామం గొడుగుచింతకు వెళ్లి నాదమునికి నివాళులర్పించి నాదముని భార్య కల్పనను పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పాడు.



## మార్కెటింగ్ డైరెక్టర్ గురుస్వామికి ఘన సన్మానం



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాల కూరుకు చెందిన గురుస్వామి బంగారుపాల్యం మార్కెటింగ్ డైరెక్టర్గా నియమించినందుకు ఆదివారం స్వగ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు చూడ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ షణ్ముఖం. లెక్చరర్ పెద్ద పాల్యం నాగరాజులు పాల్గొన్నారు.

## 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వెంటనే 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి డిమాండ్ చేశారు. నగరంలోని ఓ ప్రైవేటు కోచింగ్ సెంటర్లో ఆదివారం జిల్లా ఏపీటీఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలపరిమితి గడిచిపోయిన 12వ పీఆర్సీ అమలు కావాల్సి ఉండగా కనీసం 12వ వేతన సవరణ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే 12వ కమీషన్ ను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, పెండింగ్ ఉన్న డీఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత విద్యాసంఘాల చీఫ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు చదువు చెప్పే అవకాశం కల్పించమని ఫ్యాప్టో డిమాండ్ చేసే స్థితికి ప్రభుత్వం వచ్చిందంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం అవుతోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.చంగల్రాయలు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీ నూనె విక్రయాలపై చర్యలకు బీజేపీ నేత మంత్రికి విజ్ఞప్తి

### ఆహార భద్రతా తనిఖీ వాహనం ప్రజల కోసం అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో కల్తీ వంట నూనె విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ఈ విషయంలో జిల్లా ఆహార భద్రతా అధికారుల నిర్లక్ష్యం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేస్తూ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు. వివిధ మార్కెట్లలో నకిలీ బ్రాండ్ల నూనెను లేబులింగ్ లేకుండా విక్రయిస్తున్న వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు ఫిర్యాదు చేసి, వినతిపత్రం సమర్పించారు. కల్తీ నూనె వాడకంతో గ్యాస్ అజీర్ణం, గుండె, లివర్ సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వంటి జబ్బులు కూడా అధికంగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రేణిగుంట బస్టాండ్, రైల్వేస్టేషన్ బైరాగిపట్టెడ ప్రాంతాల్లో అనధికారికంగా నూనెను విక్రయిస్తున్న వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే ప్రజల ఆరోగ్యాన్ని ముప్పు పెట్టుతున్నారన్నారు రోడ్డు పక్కన భోజన కేంద్రాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఈ నకిలీ నూనెను వినియోగిస్తున్నాయని ఆరోపించారు. 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం తిరుపతికి కేటాయించిన వాహనం ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడకపోవడం విచారకరమని, దీనిని తిరుపతిలో తనిఖీలకు వినియోగించాలని కోరారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్ఎస్ ఫుడ్‌కోర్ట్‌లో పరీక్షించిన నూనె విలువ 53గా ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర అనర్థాలకు దారితీయవచ్చని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**బీజేపీ తరఫున సమర్పించిన ప్రధాన డిమాండ్లు**

తిరుపతిలోని అన్ని ఆయిల్ డీలర్లపై తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. నూనె నమూనాలు సేకరించి ల్యాబ్ ద్వారా పరీక్షలు జరిపించాలి నిర్లక్ష్యం చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలిని కోరారు. ప్రజల అవగాహన కోసం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఆహార భద్రత పరీక్షల వాహనాన్ని మార్కెట్లలో వినియోగంలోకి తేవాలి. ఈ విషయంలో వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు కోలా ఆనంద్ భాను ప్రకాష్ రెడ్డి బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్, బీడీ బాలాజీ నరేష్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ కరుణించండి... చలాన కట్టారు.. సర్వే మరిచారు

### చలాన చెల్లించి నాలుగు నెలలు గడిచినా సర్వే కోసం నిరీక్షణ బాధితుడు రాఘవ రెడ్డి విజ్ఞప్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూర్వకాలం నుంచి తమ అనుభవంలో ఉన్న వ్యవసాయ భూమిని రిసర్వేలో అవకతవకలు చేసారని రీసర్వే చేసి తమ భూములు హద్దులు చూపి పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేసి ఇవ్వాలని చిత్తూరు జిల్లా సర్వేయర్‌కు చలాన కట్టి నాల్గునెలలు పూర్తి కావస్తున్నా నేటికి సర్వే చేయడం మరిచిపోయారని చిత్తూరు జిల్లా కలెక్టర్ గారూ నాసమస్యపై కరుణించాలని ఐరాల మండలం దిగువ కామినాయణపల్లికి చెందిన కె.మునస్వామి రెడ్డి కుమారుడు కె.రాఘవరెడ్డి విజ్ఞప్తి చేశారు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. చిత్తూరు జిల్లా, ఐరాల మండలం కమినాయనపల్లి రెవెన్యూ గ్రామ లెక్కల ధాఖలలో సర్వే నెంబరు:331/ఏ నందు 03, ఎకరాల 61 సెంట్లు, సర్వే నెంబరు: 336 నందు 0.23 సెంట్లు, సర్వేనెంబరు:324 నందు 33 సెంట్లు వంటి విస్తీర్ణం గల భూములు మాఅనుభవంలో రికార్డులో ఉన్నాయి. అయితే 2023 సంవత్సరంలో మాభూములు రీసర్వే చేసినప్పుడు భూములు మార్చి తారు మారు చేసి రికార్డులలో నమోదు చేసిన నాభూములు చిత్తూరు జిల్లా సర్వేయరు సర్వే చేసి హద్దులు చూపి పట్టదారుని పాసుపుస్తకాలు లో నమోదు చేసి ఇవ్వని 2025 మార్చి 12 వతేది బ్యాంకులో చలానా కట్టి నాల్గు నెలలు గడుస్తున్న నేటికి సర్వే చేయక పోవడం గమనార్హం. ఐరాల మండలం పరిధిలోని కామినాయన పల్లి రెవెన్యూ గ్రామ లెక్కల ధాఖలలో సర్వే నెంబరు 331/ఏ నందు03 ఏకరాల, 61 సెంట్లు, సర్వేనెం:336 నందు 0:23 సెంట్లు, సర్వేనెం: 324 నందు 0:33 సెంట్లు వంటి విస్తీర్ణం గల భూములు ను 2023 సంవత్సరంలో రెవెన్యూశాఖ అధికార్లు రీసర్వే చేసి నాఅనుభవంలో, రికార్డులలో ఉన్న భూములు తారు మారు చేసి నందున మాపక్క దార్లతో తగాదాలు ఏర్పడినాయి. అందుకోసం మాఅనుభవంలో రికాడ్లులో ఉన్న భూములను సర్వేచేసి హద్దులు చూపి పట్టదారుని పాసుపుస్తకాలలో భూములు నమోదు చేయాలని 2025 మార్చి 12 వతేది చిత్తూరు నందు ఉన్న భారతీయ స్టేట్ బ్యాంక్‌లో 1750 చలాన కట్టి డీడీఓ కోడ్ నెంబరు:11012305001 నెంబరు గల రశీదు పొంది నాను. 2025 మార్చి 20 వతేది లోగా సర్వే చేసి సమస్య పరిష్కారం చేస్తామని రసీదులో ఉంది. అదేరోజున చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినాను. అయిన ఫలితం లేదు. నేను నా అనుభవంలో ఉన్న భూములను సర్వే చేయాలని చలనా కట్టి 4నెలలు పూర్తి కావస్తున్నా నేటికి జిల్లా సర్వే అధికార్లు సర్వే చేయడం మరిచిపోయినారు. కావున ఇప్పటికైనా మీరు నసమీద దయఉంచి పూర్వకాలం నుంచి నాఅనుభవంలో రికార్డులలో ఉండి రెవెన్యూ శాఖ అధికార్లు తారు మారు చేసినభూమిని కలెక్టర్ వారు మాసమస్య పై కరుణించి జిల్లా సర్వేయర్ చేత సర్వే చేసి నాపేరుతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకంలో భూములు నమోదు చేసి నాకు న్యాయం చేయగలరని బాధితుడు కె.రాఘవ రెడ్డి కోరుతున్నారు.

## రికార్డుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టడం విడ్డూరం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యాప్‌లతో పిల్లలకు అక్షరాలు రావని, గిన్నిస్ బుక్ రికార్డుల కోసం పాఠశాల తెలిసిన తర్వాత యోగా, పిటిఎం పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తులు తెచ్చి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమైన చర్యని, ప్రభుత్వం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రకరకాల యాప్ల వల్ల పిల్లలకు అక్షరాలు, గణితం వస్తుందా అని సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బోధనకి ఆటంకంగా ఉన్న అన్ని రకాల యాప్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లీఫ్ యాప్ ద్వారా పిల్లల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం వివరాలు మాకు మాత్రమే ఉంటుందని, మంత్రి చెప్పినా ఆచరణలో రకరకాల యాప్‌లు పిల్లల భోదనకు ఆటంకంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాల సమయంలో కర్మయోగి, పి4 ద్వారా దత్తత తీసుకోవాలని వత్తిడి వల్ల బోధనకు ఆటంకం కలుగుతుందని ఆలోచన విద్యాశాఖ అధికారులకు లేదా అని ప్రశ్నించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి మాట్లాడుతూ 24 నెలలు గడిచినప్పటికీ 12వ పిఆర్‌సి కమిషన్ చైర్మన్‌ను నియమించకపోవడం దారుణమని, తక్షణం 12 పిఆర్సి కమిషన్ చైర్మన్ నియమించాలని, నాలుగు డీఎలను చెల్లించాలని, ఇతర బకాయిలన్నీ చెల్లించాలని కోరారు. ప్రభుత్వం తక్షణం ఉపాధ్యాయుల సమస్యల మీద స్పందించకుంటే ఆగస్టు 12న చలో డైరెక్టర్ కార్యాలయం కి పిలుపు నిస్తామని తెలిపారు. మరొక బిఆర్‌టిఎస్ రోడ్డు ఉద్యమానికి ఉద్యోగ ఉపాధ్యాయలు సిద్ధమవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు సురేష్, పద్మజ, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు పాల్గొన్నారు.

# సీసీరోడ్డు కల్పన, ఆలయఅర్చకునికి వేతనం అత్యంత సంతోషదాయకం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరు మజరా కోటపాడు గ్రామానికి 76లక్షల రూపాయలతో సిమెంటురోడ్డు నిర్మించడం, తమ గ్రామంలోని ఆలయ అర్చుకునికి 10వేలరూపాయల వేతనాన్ని మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు అత్యంత సంతోషంతో ఈసౌకర్యాలు కల్పించిన నేతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈగ్రామానికి మట్టిరోడ్డు ఉండగా నాలుగుచినుకులు పడినా విద్యార్థులు ఆ బురదలో పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి కావడంతో అనేకవిదాలుగా ఆందోళనలు చేశారు. గత ప్రభుత్వం హాయంలో నిధులు మంజూరుఅని కలెక్టర్ ప్రకటించినా పనులు జరగలేదు. ఈ విషయాన్ని గురించి మహిమలూరుకు చెందిన తెలుగుదేశం నాయకుడు వల్లూరు వెంకటరమణారెడ్డి రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన వెంటనే స్పందించి అధికారులతో చర్చించి సిమెంటురోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకున్నారు. కాగా తాజాగా ఆగ్రామంలోని ఆలయ అర్చుకునికి నెలసరి 10వేలరూపాయల వేతనాన్ని కూడా మంత్రి ఆనం మంజూరు చేశారు. మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.దాంతో ఆదివారం గ్రామస్థులు సిమెంటురోడ్డు నిర్మాణం, అర్చుకునికి వేతనం కోసం



ఆవిరళ కృషిచేసిన టిడిపి నాయకుడు వల్లూరు వెంకటరమణారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి ఆయనను శాలువాతో సన్మానించారు. తమ గ్రామాభివృద్ధికి ఇదేవిధంగా భవిష్యత్తులో కృషిచేయాలని వారు కోరారు.

# నలుగురు మృతుల కుటుంబాలకు కంచి ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన నలుగురి కుటుంబాల వారికి ఆదివారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 40వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయాకుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేలరూపాయలవంతున ఆర్థికసాయ మందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందల మందికి ప్రతినిత్యం ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65 లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజికసేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేలరూపాయలవంతున స్వంత నిధులు అందించేలా ఏడాదిన్నరక్రితం ప్రారంభించి కొనసాగి స్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాస రథయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరు పాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 2వవార్డుపరిధిలోని షేక్ షరీఫున్నీసా కుటుంబాన్ని, 4వవార్డుపరిధిలో చల్లాసునీత కుటుంబాన్ని, 13వవార్డు పరిధిలోని ఆత్మకూరు పెంచలయ్య కుటుంబాన్ని, 23వవార్డు పరిధిలోని దేవరాయపల్లి సుధాకరాచారి కుటుంబాన్ని, కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టస్ట్ ప్రతినిధులు అచ్చోలు నరశింహారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వంలో రెండు రికార్డులు సాధించాం

## సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఘనత, అలాగే కండలేరు వరద కాలువకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఆగస్టు మొదటి వారంలోనే నీటిని విడుదల చేశామని సోమశిల ప్రాజెక్టు చైర్మన్‌గా నాకు గర్వకారణం అని ఈ రెండు రికార్డులు సాధించామని సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం సోమశిల ప్రాజెక్టు నుంచి కండలేరు వరద కాలువకు నీటి విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమశిల ప్రాజెక్టు చైర్మన్ ఏలూరు కేశవ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి మాట్లాడుతూ.. సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 12,500 క్యూసిక్కులు చేరడంతో ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకుఉన్నతాధికారుల సూచనలతో మేరకు సోమశిల జలాశయం నుంచి కండలేరు వరద కాలువకు నీటిని విడుదల చేశామన్నారు. ప్రస్తుతం జలాశయంలో 35 టీఎంసీలు నీటి నిలువు ఉన్నట్లు దిగువకు 4వేల క్యూసెక్కుల నీటిని ప్రాజెక్ట్ అధికారులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఇలాగే వరద కొనసాగితే సోమేశ్వరుడు ఆశీస్సులతో రాబోయే రోజుల్లో రెండో పందుకు డోకా ఉండదని అన్నారు. ఈ సంవత్సరం రెండో పంటకు ఒడిదుడుకులకు ఎదుర్కొని అధికారులు అప్రమత్తంగా ఉండడంతో ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని ప్రాజెక్ట్ అధికారులను ఆయన కొనియాడారు. త్వరలో ఆఫ్రాన్ పనులు కూడా మొదలు పెడతామని ఆయన అన్నారు. గేట్లు మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్ట్ అధికారులు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ బి.వెంకట రమణారెడ్డి, సోమశిల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాస్ కుమార్, కలవాయి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్, తెలుగుగంగప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, సోమశిల ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర ప్రసాద్, ఉత్తర కాలవ నీటి సంఘం అధ్యక్షులు డి.పెంచల ప్రసాద్ నాయుడు, తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, సాంబయ్యనాయుడు, ఉదయగిరి శ్రీకాంత్, జేఈలు పెద్దిరాజు, నిఖిల్, ఆంధ్రప్రదేశ్ వర్క్ చార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పలపాటి రామయ్య, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాజెక్టు సిబ్బంది గుడిపాటి రవి, గుమ్మడి రాజా తదితరులు పాల్గొన్నారు.

# నువ్వురుపాడు ఆలయానికి 5లక్షల నిధులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వురుపాడులోని శ్రీ కోదండ రామాంజనేయస్వామి ఆలయానికి మరమ్మత్తులకు గాను ఐదులక్షలరూపాయల నిధులను రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి కృషితో ప్రభుత్వం మంజూరు చేసింది. దాంతోపాటు ఈ ఆలయ అర్చకునికి 10వేలరూపాయల నెలసరివేతనాన్ని కూడా మంత్రి మంజూరుచేశారు. దాంతో ఆలయం అభివృద్ధి చెందడంతోపాటు నిత్యధూపధీపనైవేద్యాలు నిత్యం కొనసాగనున్నాయి. ఈ నిధుల మంజూరు పత్రాలను ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్ తెలుగుదేశం నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డిల చేతుల మీదుగా ఆగ్రామ టిడిపి యూనిట్ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంక్షేమసంఘ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కొండ్రెడ్డి రమణారెడ్డి అందుకున్నారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలోని ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, మంజూరుకు కృషిచేసిన తెలుగుదేశం మండల అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, ప్రధానకార్యదర్శి డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం క్లస్టర్ ఇన్‌చార్జ తలచీరు బాబునాయుడు, బి.చిరువెళ్ళ మాజీ సర్పంచ్ కరేటి హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల

# నీటి హక్కులను కోల్పోతున్న తెలుగు రాష్ట్రాలు

- రాయలసీమ, తెలుగు గంగ ప్రాజెక్టులను టార్గెట్ చేయడం తగదు : బీజేపీ సీనియర్ నేత మిడతల రమేష్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** కర్ణాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలు నీటి హక్కులను కోల్పోతున్నాయని బీజేపీ సీనియర్ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. పొదలకూరులో ఆదివారం ఆయన స్థానిక బిజెపి నాయకులతో కలిసి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాజెక్టులకు కృష్ణా జలాలు వినియోగం వలన హక్కులు కోల్పోతున్నామనీ తెలంగాణ మంత్రులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం వలన కృష్ణా జలాలలో కోల్పోతున్న హక్కులపై కర్ణాటకను తెలంగాణ మంత్రులు ఎందుకు ప్రశ్నించట్లేదన్నారు. ప్రకృతి సహజ స్వభావం పరిశీలిస్తే తెలంగాణలో పొలాలు ఎత్తు భాగంలో ఉంటాయని, తెలంగాణ భూభాగానికి దిగువన కృష్ణా జలాలు ప్రవహిస్తున్నాయని వివరించారు. శ్రీశైలం ముందు భాగంలో ప్రవహిస్తున్న కృష్ణా జలాలను తెలంగాణ ప్రభుత్వం కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాత్రమే వినియోగించుకోవాల్సి ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులకు లిఫ్ట్ సిస్టం ద్వారా మాత్రమేనీటి మళ్లింపు సాధ్యమవుతుందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు దిగువ ప్రాంతంలో రాయలసీమ బితెలుగు గంగ ప్రాజెక్టులుకు గ్రావిటీ ద్వారా నీరు అందుతుందని తెలిపారు. సహజ గ్రావిటీ నీటిలో తెలంగాణ హక్కులుకు నష్టమంటూ పోరాటం చేయడం విచిత్రంగా ఉందన్నారు. కర్ణాటక ప్రాజెక్టుల వలన నీటి హక్కులు పోతున్నాయో, రాయలసీమ ప్రాజెక్టులతో నీటి హక్కులు పోతున్నాయో తెలంగాణ మంత్రులు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. వృధాగా సముద్రం లోకి వెళ్తున్న గోదావరి జలాలను కృష్ణా జలాలకు తరలిస్తే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే వాస్తవ విరుద్ధంగా తెలంగాణ మంత్రులు నీటి హక్కుల పోరాటం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట బిజెపి సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రహ్మణ్యం, రాచపూటి ధనుంజయ రావు, సన్నికంటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇస్కాన్‌లో విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఇస్కాన్ అధ్యక్షులు డాక్టర్ సుఖదేవస్వామి అంతర్జాతీయ శ్రీ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ప్రతి ఏటా జన్మాష్టమి సందర్భంగా పిల్లలకు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం ఆనవాయితుగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు శ్లోకాలు ఉచ్చరణ కలరింగ్ డ్రాయింగ్ వ్యాసరచన పోటీలతోపాటు ఫ్రాన్సి డ్రెస్ ధార్మిక పాత్రలు నిర్వహించామన్నారు. ఈ పోటీలో గెలుపొందిన పిల్లలకు జన్మాష్టమి 16వ తేదీన బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు రాధాకృష్ణులకు ఉయ్యాల సేవ భజనలు చేయడం జరుగుతుంది అన్నారు. 9వ తేదీ బలరాము జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆ రోజు సాయంత్రం కృష్ణ బలరాములకు అభిషేకాలు చేస్తామన్నారు. 16వ తేదీన జన్మాష్టమి సందర్భంగా అర్ధరాత్రి 12 గంటల వరకు భజనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. తదుపరి 17వ తేదీన ప్రభుపాదుల వారి వ్యాస పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. భగవద్గీత మానవ జీవితానికి ఒక మాన్యువల్ లాంటిదని పేర్కొన్నారు.చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సుఖదేవ స్వామి సూచించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ సతీమణి ప్రవీణ పాల్గొన్నారు. అనంతరం ప్రవీణ మాట్లాడుతూ.. పిల్లలకు ఇటువంటి సాంస్కృతిక పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# జ్యోతిష ప్రవీణ పురస్కారం.. స్వర్ణ కంకణం ప్రధానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో జ్యోతిష శాస్త్రం నందు ప్రత్యేకత చాటుకుంటూ జ్యోతిష్యం చెబుతున్న ప్రముఖ జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ జ్యోతిష ప్రవీణ పురస్కారం, స్వర్ణ కంకణం అందుకున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో త్యాగరాజ గాన సభ చిక్కడపల్లి వేదికగా స్వాతంత్ర దినోత్సవ 31వ సువర్ణ కంకణ అవార్డు సంబరాలు జరిగినాయి. ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించి లలిత కళాసమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ అరుదైన పురస్కారం, స్వర్ణ కంకణం అందజేసి ఘనంగా సన్మానం చేశారు. తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఎమ్మెల్సీ సభ్యులు రుద్రరాజు పద్మనాభ రాజు చేతుల మీదుగా పురస్కారం తీసుకున్నారు. హాస్యబ్రహ్మ జెన్నీ, ప్రముఖ జ్యోతిషవాస్తు శాస్త్రవేత్త కక్రావీరభద్రం, విద్యావేత్త కోమటి రాజగోపాల్‌రెడ్డి, సినీ నటులు శివాజీ రాజా, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, వ్యాపారవేత్త చందా వెంకటస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సిహెచ్ వి.కృష్ణారెడ్డి తదితరులు ఆయనను అభినందించి ప్రశంసించారు.

# ఆత్మకూరులో 30ఆలయాల మరమ్మత్తులకు 1.5 కోట్ల నిధులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో 10, మండలంలో 20 దేవాలయాలకు మరమ్మత్తులుకు గాను ఐదు లక్షలరూపాయల వంతున 150 లక్షలరూపాయలను రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయరెడ్డి మంజూరు చేయించారు. ఈమేరకు మంజూరు పత్రాలు రాగా వాటిని ఆయా గ్రామ నాయకులకు తెలుగు దేశం పట్టణ, మండల నాయకులు పంపిణీ చేశారు. సిజిఎఫ్ నిధులనుండి ఈ నిధులను మంత్రి మంజూరుచేయించారని, గతంలో ఎన్నడూలేని విధంగా ఇంతపెద్ద మొత్తంలో నిధుల మంజూరుచేసిన మంత్రి రామ నారాయణరెడ్డి కృషి అమోఘమని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఈ మంజూరు పత్రాలను పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డిలు పంపిణీ చేశారు. పట్టణ, మండల నాయకులు ఆలయాల అభివృద్ధి గురించి మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్ళగా ఆయన నిధులు మంజూరు చేశారని వారు తెలిపారు. ఆలయాల అర్చకులకు కూడా ప్రభుత్వం 10వేల రూపాయల వంతున వేతనాలను నిర్ధారించిందని మంత్రి ఆదేశాల మేరకు ఈ పత్రాలను కూడా ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో అందజేశారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీగోపాలకృష్ణ ఆలయం (కృష్ణమందిరం)కు 5లక్షల రూపాయల నిధులురాగా పత్రాలను పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్యకు అందజేశారు. మండలంలోని మురుగుళ్ళ గ్రామంలో ఆలయానికి ఐదులక్షల మంజూరు కాగా పత్రాలను నాయకుడు పచ్చా పిచ్చయ్య నాయుడుకు అందజేశారు. నువ్వురుపాడు ఆలయాలని మంజూరైన నిధుల పత్రాలను ఆగ్రామ టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి రమణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, జిల్లా తెలుగురైతు నాయకుడు మద్దినేని నారాయణ, తెలుగుదేశం క్లస్టర్ ఇన్‌చార్జ్ తలచీరు బాబునాయుడు, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


నిర్మాణంతో సరిపెట్టేశారు..

# నీరు నింపడం నీరుగార్చారు

- అలంకార ప్రాయంగా పశువుల నీటి తొట్టెలు
- వేలాది రూపాయలు వృధా చేశారంటున్న స్థానికులు



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు పశు సంవర్ధక శాఖ అధికారుల సూచన మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పలు గ్రామాలలో నీటి తొట్టెలు నిర్మించారు. వీటి నిర్మాణానికి ఒక్కొక్క తొట్టెకు రూ.33వేలు ఖర్చు చేశారు. వీటికి నీరు నింపే బాధ్యతను సంబంధిత గ్రామపంచాయతీలకు అప్పగించారు. తూర్పు యర్రబల్లి గ్రామంలో నిర్మించిన నీటి తొట్టెల్లో నీరు నింపకపోవడంతో మందుబాబులకు ఇవి చెత్త కుండీలుగా మారిపోయాయి. చీకటి పడితే వాటిపై కూర్చొని మద్యం తాగి సీసాలను పగలగొట్టి వాటిలో పడేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నవిస్తున్నారు.

## వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని పాతూరు నివాసి మల్లినేని చంద్రశేఖర్ వసుంధర, దంపతుల స్వగృహంలో, వారి కనిష్ట పుత్రిక రోజా వివాహాన్ని పురస్కరించుకొని, జరుగుతున్న గంధపు నలుగు కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని నవవధువు రోజాను మంగళఅక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, మల్లి నేనిపవన్ కుమార్, పులిచర్ల నారాయణరెడ్డి, కోడూరి నాగిరెడ్డి, ఇతర నాయకులు, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.